



# జీవితం - - ప్రతాప వెంకట సుబ్బారాయుడు



జీవితం ఇంద్రధనుస్సులా
ఆకర్షణీయంగా కనిపించాలి
ఆనందాంబుధిలో అనుక్షణం ఓలలాడాలి
మధుర తాయిలాలని ఒక్కసారన్నా రుచిచూడాలి
సౌగంధికపుష్ప సుకుమారత్వం
అణువణువునా గోచరించాలి
పంచేంద్రియాలను మధురానుభూతుల
భావనలు ముప్పిరిగొనాలి
ఇలాంటి అందమైన అనుభూతులన్నీ
మనకే కావాలనుకుంటే ఎలా?
షడ్రుచుల కలయికే జీవితం అన్న
స్థితప్రజ్ఞత అలవడడానికే
వత్సరానికోసారి షడ్రుచులపచ్చడి సందేశం
వర్తమానం ఎలావున్నా..భవిష్యత్తుపట్ల
జాగరూకత ఎరకపరచేదే పంచాంగశ్రవణం
ఎండలు మండిపోతున్నా_
కమ్మని గొంతుతో సేదదీర్చే కోయిల..
లేచివుళ్లతో కళ కళ్లాడుతూండే చెట్లూ..
నిజమైన వ్యక్తిత్వ వికాసానికి చిరునామాలు
అన్నింటికన్నా ముఖ్యంగా
ఈ భూలోకం మనందరికీ కొంతకాలపు విడిది
వచ్చాం..ఆనందించాం..వెళ్లిపోతామనుకుంటే
అసలు ఏ ఇబ్బందీ ఉండదు
ఎటొచ్చీ..నేనూ..నాదీ అనుకుంటేనే చీకూ చింతా!

0 Comments Sort by Oldest



Add a comment...

Facebook Comments Plugin

మరిన్ని శీర్షికలు

- ముచ్చటగా మూడు వసంతాలు పూర్తి చేసుకుని నవ్యోత్సాహంతో నాలుగో వసంతంలోకి - -బన్ను

- **సరదానందం - ..**
- **అవీ - ఇవీ** - భమిడిపాటి ఫణిబాబు
- **పంచ్ పటాస్** - రాం ప్రసాద్
- **స్టడీ స్కిల్స్** - Dr. Murali Manohar Chirumamilla
- **అరి సె ల్లాంటి ఐకమత్యమే - మణుగు బూలంత మహాబలం.** - ఆదూరి.హైమావతి.
- **రాజస్థాన్ అందాలు చూద్దాం రారండి ( ఆరు+1 వ భాగం)** - కర్రానాగలక్ష్మి
- **నవ్వునాలుగుయుగాలు** - సరసి
- **వీక్షణం** - పి.యస్.యం.లక్ష్మి
- **8-04-2016 నుండి14-04-2016 వారఫలాలు** - శ్రీకాంత్
- **సాహితీవనం** - వనం వెంకట వరప్రసాద రావు
- **నీరే ప్రాణాధారం - -** గోగుమళ్ల కవిత




Serials
Stories
Columns
Cinema
Cartoons

Videos
Submit Article
Contact
Advertise
Old Issues

©All rights reserved to gotelugu